| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 14 Oct 2024 | Home Contents Insurance Coverage for Your Home | Andhra Prabha |

# ఇంటికి కావాలి పాలసీ రక్షణ

## నిర్మాణానికి, ఇంట్లో వస్తువులకు బీమా



**ముంబై:** సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు చాలా మంది తమ జీవిత కాల పొదుపు పెట్టుబడిగా పెడతా రు. ఇలాంటి కలల ఇంటిని రక్షించుకోవడం కూడా అంతే ముఖ్యం మన ఆర్థిక రక్షణ కోసం లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఎలా చేసుంటామో అలాగే ఇంటి రక్షణ కోసం కూడా ఇన్సూరెన్స్ చేయడం అంతే ముఖ్యమైనదని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రాపర్టీ యుడబ్ల్యూ, రిస్క్ ఇంజినీరింగ్ హెడ్ గురుదీప్ సింగ్ బత్రా తెలిపారు. ఇంటి రక్షణ కోసం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా భారత్ గృహ రక్ష పాలసీని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు.

### భారత్ గృహ రక్షా పాలసీ

ఇది భవన నిర్మాణం, దానిలోని వస్తువులు రెండింటినీ కవర్ చేసే ఒక హోం ఇన్సూరెన్స్ పాలసీ. ఏదైనా పరిస్థితుల్లో భవనం, ఇంటిలోని వస్తువులు దెబ్బతింటే పునర్మిణం ఖర్చు లేదా మరమ్మతుల ఖర్చుతో పాటు, వస్తువులకు జరిగిన నష్టాన్ని కూడా ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తుంది. ఇంటికి ఇన్సూరెన్స్ తీసుకున్న సమయం లో ఆటోమిటిక్‌గా 10 లక్షల రూపాయల పరిమితితో ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్ కవరేజీలో 20 శాతం వరకు ఆటోమెటిక్‌గా ఇన్సూర్ అవుతుంది. ఇంతకంటే ఎక్కువ మొత్తానికి వస్తువులకు ఇన్సూరెన్స్ చేయాలంటే ఇంట్లో ఉన్న వస్తువుల వివరాలను ఇన్సూరెన్స్ కంపెనీకి ఇవ్వాల్సి ఉంటుంది. హోం పాలసీలో యాడ్ ఆన్‌గా పర్సనల్ యాక్సిడెంట్ కవర్‌ను జోడించవచ్చు. నిర్మాణం, వస్తువులకు నష్టం జరిగిన సమయంలో ఇన్సూర్ చేసిన వ్యక్తి చనిపోతే నామినికి 5 లక్షల వరకు పరిహారం చెల్లిస్తారు. ఇంట్లో వస్తువులు, విలువైన ఆభరణాలు విషయంలో ఇన్సూరె న్స్ కంపెనీ, ఇన్సూరెన్స్ తీసుకున్న వ్యక్తుల సరస్పర ఆమోదం ఆధారంగా విలువ చెల్లిస్తారు.

### ఈ పాలసీలో కవర్ చేసే అంశాలు

హోం ఇన్సూరెన్స్ పాలసీలో ప్రదానంగా పలు ప్రమాదాలను కవర్ చేస్తుంది. అగ్ని ప్రమాదం, విస్ఫోటనం లేదా పేలుడు, పిడుగుపాటు, భూకంపం, అగ్ని పర్వతాలు విస్ఫోటనం చెందడం, ఇతర ప్రకృతి వైపరీత్యాలు, తుపాన్, వరద ముంపు, కొండచెరియ లు విరిగిపడడం, రాళ్లు విరిగిపడడం, బుష్‌ఫైర్, ఫారెస్ట్‌ఫైర్, భాహ్య వస్తువుల నుంచి తీవ్ర నష్టం, మిస్సైల్ టెస్టింగ్ ఆపరేషన్లు, అల్లర్లు, సమ్మెలు, హానికరమైన ఇతర నష్టాలు, తీవ్రవాద చర్య, నీటి ట్యాంక్‌లు, పరికరాలు, పైపులు పగిలిపోవడం వల్ల జరిగే నష్టాలు, ఆటోమెటిక్ వాటర్ స్ప్రింక్లర్ల నుంచి లీకేజీ వల్ల జరిగే నష్టాలు కవరేజీలో ఉంటాయి. ఈ కారణాల్లో ఏ ఒక్కదాని మూలంగా నష్టం జరిగితే ఏడు రోజుల్లోగా ఇన్సూరెన్స్ సంస్థకు తెలియచేయాల్సి ఉంటుంది. ఉద్దేశపూర్వంగా చేసే నష్టాలకు పాలసీ కవరేజీ ఉండదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కూల్చివేతలు జరిగిన సమయంలోనూ ఇన్సూరెన్స్ కవరేజీ ఉండదు. ఇంటి భవనం కోసం తీసుకునే కవరేజీలో గ్యారేజీలు, వరండాలు, నివాసం కోసం డొమిస్టిక్ అవుట్ హౌస్‌లు, కాంపౌండ్ గోడలు, రిటైనింగ్ గోడలు, పార్కింగ్ స్పేస్‌లు, సోలార్ ప్యానెల్స్, స్టోరేజ్ వాటర్ ట్యాంక్‌లు, శాశ్వత ఫిక్చర్‌లు, ఫిట్టింగ్స్, అంతర్గత వస్తువుల కవరేజీ కోసం టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఫర్నిచర్, ఇతర గృహోపకరణాలు వంటి ఇంటి లోపల ఉన్న ఆస్తులు కవర్ చేయబడతాయి. హోం ఇన్సూరెన్స్‌ను ఆస్తి యజమాని, అగ్రిమెంట్ ఉన్న అధీకృత యజమాని, భూయజమాని, అగ్రిమెంట్ కింద అద్దెకు ఉన్న వారు ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు. ఆస్తిని రెసిడెన్షియల్, నివాస ఉద్దేశాల కోసం ఉపయోగించబడితేనే ఈ కవర్ తీసుకోవచ్చు. భారత్ గృహ రక్షా పాలసీ అనేది విస్తృత శ్రేణి ప్రమాదల నుంచి ఇంటిని పూర్తి రక్షణ అందించడానికి రూపొందించారు. ఇది సమగ్ర, యూజర్ ఫ్రెండ్లీ హోం ఇన్సూరెన్స్.